'ఆదా' కథల పోటీల్లో ఎంపికైన కథ

నిశ్శబ్ద కెరటాలు

- ఎం.ఆర్.అరుణకుమారి



"తప్పు మీరు చేసి శిక్ష నన్ననుభవించమం టారా?" అమీనా తీవ్రంగా ప్రశ్నించింది.

"మేం తప్పు చేశామా?" ఫాతీమా విరుచుకుప డింది. "అవునే. ప్రపంచానికి విరుద్ధంగా మేమే తప్పు చేశాం. బిడ్డల్ని కనడం, వాళ్ళు సుఖ సంతో షాలతో పదికాలాలపాటు చల్లగా ఉండాలని కోరుకోవడం కూడా తప్పే ఐతే... మాదీ తప్పే!"

"ఆ! ఆ! సాకలేనప్పుడు ఇంత మంది బిడ్డల్ని కనడం తప్పు కాదా? బిడ్డల బాగుకోసమంటూ ఒక బిడ్డ బతుకు బలిచెయ్యడం మీ స్వార్థం కాదా?"

"ఏమిటీ! బలి, స్వార్థమంటూ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నావు? అసలింతకూ ఆయనకేం తక్కు వని?"

"అన్నీ ఎక్కువయ్యాయనేకదా నేనంటున్నది కూడా!" వ్యంగ్యంగా అంటున్న అమీనాను చూస్తే అరికాలి మంట నెత్తికెక్కింది ఫాతీమాకు.

"ఒళ్ళు కొవ్వెక్కింది నీకు" కసిగా అంది "తల్లిని కూడా చూడకుండా ఎన్నెన్ని మాటలంటున్నావే?"

"హు! తల్లి! బిడ్డ బాగుకోరేదే తల్లిగానీ... కనంగానే కాదు"... 'కొవ్వెక్కి జంతువుల్లా' అనబోయి బలవంతాన ఆపుకొంది అమీనా.

ఫాతీమా నివ్వెరపోయింది. తన బిడ్డ బాగు తను కోర లేదా? చాలీచాలని చిరుగుగుడ్డలు, ఆకలి తీరని పస్తులు లేకుండా తన బిడ్డ మంచి బట్టలు వేసుకోవాలని, మూడు పూటలా కడుపునిండా తిండి తినాలని తను ఆశించటమే తప్పయిపోయిందా? నిజమే! అతగాడికి కొంచెం వయసె క్కువే కావచ్చు. ఐతే ఏమిటి? అపార ధన రాశులున్నాయి కదా! తిండికే కనాకష్టమైన బతుకులు తమవి. ఎదురు కట్నమిచ్చి మరీ అమ్మాయిని పెళ్ళి చేసుకొంటామం టుంటే ఎగిరి గంతెయ్యని తల్లిదండ్రులుంటారా? నజీర్ ఈ పెళ్ళి సంబంధం గురించి చెప్పగానే తను కూడా సంతోషంతో ఉక్కిరి బిక్కిరైపోయింది.

★ ★ ★

"నీ రొట్టె విరిగి నేతిలో పడింది ఫాతీమా!" నజీర్ మాటలకు నిర్లిప్తంగా చూసింది ఫాతీమా.

ఏమిటేమిటంటూ ఆతృత పడ్తుందను కొంటే కనీసం పెదవి కదల్చని ఫాతీమా వైఖరికి ఆశ్చర్యపోయాడు నజీర్.

"ఏమమ్మా! మీకు మంచి శుభవార్త తెస్తే ఉలకవు. పలకవు." నజీర్ భారీకాయం నేలమీద కూర్చోలేక ఆపసోపాలు పడుతోంది. చేరవేయడానికి సోఫాలు, కుషన్ కుర్చీలు లేవు మరి!

"పూట గడవడమే పండగైన మాకు శుభవార్తలేముంటా యిలే!" పొయ్యి రగిలిస్తూ అంది ఫాతీమా.

"అదో! అదే వద్దనేది. రోజులన్నీ ఒకేలా వుంటాయ టమ్మా! అమావాస్య తర్వాత వెన్నెల రాదా?"

"వెన్నెలా? ఆ! ఆ! వస్తుంది ఎండ, వెన్నెల, వానా... అన్నీ మా యింట్లోకే నేరుగా వచ్చేస్తాయి." అక్కడక్కడా విరిగిపో యిన పాతకాలం నాటి పెంకుల కంతల్లోనుండి పడుతున్న ఎండ పొడల్ని చూస్తూ కిలకిలా నవ్వింది అమీనా.

"అవును తల్లీ! చందమామలా నువ్వు ఇంట్లో వుంటే వెన్నెలేం ఖర్మ... అదృష్టదేవతే నేరుగా వచ్చేస్తుంది. ఆ! వచ్చేస్తుందేమిటీ...వచ్చేసింది కూడా!" అమీనాను మురి పెంగా చూస్తూ నవ్వుతూ చెప్పాడు నజీర్.

"ఏదీ? ఎక్కడా? ఈ నీళ్ళ చాయ్‌లోనా?" అమీనా కొంటెగా అంది తల్లి వడగడుతున్న టీ వేపు చూస్తూ.

"నువ్వు ఊ అనాలేగానీ... పంచభక్ష్య పరమాన్నాలు రావా తల్లీ!" ఊరిస్తున్నట్లు అన్నాడు నజీర్.

"అల్లాఉద్దీన్ అద్భుత దీపమేమన్నా ఉందా మీ దగ్గర? సరే ఐతే నేను ఊ అంటున్నా. ఏదీ మరి?" చిలిపిగా చూసింది అమీనా.

"తొందర పడకు. ఊ అన్నావుగా! వస్తాయో రాదో చూడు మరి!" అని ఫాతీమా వేపు తిరిగాడు. "ఇంకే మమ్మా! అమ్మాయి కూడా సరే అనేసింది. ఇహ మీ అంగీ కారమూ ఐతే మిగతా కార్యక్రమాలు చూస్తాను." ఫాతీమా చేతిలో టీ గ్లాసు అందుకొంటూ చెప్పాడు నజీర్. 'దేవుడా! ఈ టీ నీళ్ళు ఎట్లా తాగాలో!' అను కొంటూ.

"చిన్నపిల్ల. విషయం తెలీకున్నా ఊ అనేసిం[illegible]కో. మాకన్నా సంగతేంటో తెలీవద్దా?" ఫాతీమా [illegible]త విసుగ్గా అంది.

"అయ్యో! నా మతిమరపు మండా!" బలవంతంగా టీ ఓ గుక్క మింగి, విషయం చెప్పే నెపంతో [illegible] వారగా పెట్టేస్తూ చెప్పాడు. "అమీనాకు పెళ్ళి [illegible] తెచ్చాను. ఆయన కోటీశ్వరుడు."

"కోటీశ్వరుడా?" ఫాతీమా విస్మయంగా [illegible]. "ఈ ఇంటికా?" ఆమె చూపులు ఎన్నో ఏళ్ళబడి [illegible] మొహం చూడకండా మసిబారి పెచ్చులూడి [illegible] గుంతలు పడ్డ గచ్చుతో ఉన్న ఇల్లనబడే [illegible] కంగా చూశాయి.

"అహ్హహ్హా!" నజీర్ పెద్దగా నవ్వాడు "[illegible] వమ్మా! ఈ ఇంటినెవరూ పెళ్ళిచేసుకోరు. ఈ [illegible] కాపురమూ ఉండరు. ఈ ఇంట్లో ఉండే [illegible] బొమ్మ... అమీనా! అమీనా బేటీని చేసుకోవడానికి కోటీశ్వ రుడు సిద్ధంగా ఉన్నాడు మరి!"

"కోటీశ్వరుడేమిటి... మా అమీనాను [illegible] నడం... మీకసలు ఎగతాళిగా ఉన్నట్టుంది" ఫాతీమా నిష్ఠూరపోయింది.

"ఎంత మాట! ఎగతాళి కాదమ్మా! మీ [illegible] గనుకే మీకు సహాయం చెయ్యాలని [illegible] గానీ... ఇహ పెళ్ళికూతుర్లు దొరక్క [illegible] ట్టుకో!" నజీర్ కూడా అంతా నిష్ఠూరం [illegible] తన మాటల్లో. "అందంలో అమీనా చక్కదనాన్ని [illegible] బుద్ధి మంతురాలు. పనిమంతురాలు [illegible] అసలు విషయం కూడా బయటపడింది. "ఈ [illegible] ఉన్న అమ్మాయే కావాలని ఆయన కోరిక."

"మరి కట్నకానుకలు...?" ఫాతీమా [illegible].

"మీకే ఎదురిచ్చి మరీ చేసుకొంటామ్మా" [illegible]గా చెప్పాడు నజీర్.

"నిజమా?" నమ్మలేకపోయింది ఫాతీమా.

"అవునమ్మా! మీకసలు 'నిఖా' [illegible] పడ్డం డదు. అంతా ఆయనదే! మన బేటీ [illegible] కాదు... మీ దరిద్రం కూడా వదిలిపోతుంది [illegible] ఎలా కాల్చాలో, కాలాక... ఎప్పుడు ఎలా [illegible] తనకు కావల్సిన రూపంలో మలచుకోవాలో [illegible] పండిన అనుభవం!

ఫాతీమా కొద్దిసేపు ఏమ్మాట్లాడాలో [illegible] పరిస్థితిలో కొట్టుమిట్టాడింది. [illegible] వస్తున్న సంతోషం, ఉద్విగ్నతా... [illegible] న్నాయి. ఆమె చూపులు [illegible] మూల కూచుని వాళ్ళతో వాళ్ళ [illegible] ఈ

[illegible]తోనే ఏం సంబంధం లేనట్లున్న భర్తపై వాలాయి. [illegible]మాన్నా... పెద్దమనిషి. మూగెద్దులా... ఏమన్నా ఉలక [illegible]!"

"[illegible] నిన్ననే భాషాకంతా చెప్పాన్లేమ్మా! నీతో కూడా [illegible] చెప్పాలనే వచ్చాను." నజీర్ తేలిగ్గా చెప్పాడు.

"[illegible]? మరి నాతో చెప్పనే లేదు?" ఫాతీమా చుర [illegible] చూసింది భర్తవేపు.

"[illegible]తో మాట్లాడే ధైర్యమే అతనికుంటే నేనసలు రాకనే [illegible]" అని మనసులో అనుకొంటూ.

"[illegible]మ్మా! ఇప్పుడు నేనొచ్చిందందుకే కదా! మళ్ళీ... [illegible]లో మనకు మనస్తాపాలుండకూడదు. ముందే చెబు[illegible]! ఆయన మీరు కోరినంత డబ్బు, బంగారం, [illegible] ఇస్తాడు... ... ..." నజీర్ ఆగాడు.

"[illegible] మనస్తాపం దేనికీ?'అనుకొంది ఫాతీమా. [illegible]నా ఇతనికి వాటిల్లో వాటానో, కమీషనో కావా[illegible]! పోనీ! వెతుక్కొంటూ వచ్చాడు పనిగట్టుకొని... [illegible] పరిస్థితికి జాలిపడి. అంతేగానీ... పెళ్లికూతుళ్ళకు [illegible]చ్చి కాదు... అమీనా అంత కాకున్నా... అందగ[illegible] తమ గల్లీలో లేకా కాదు. అందులో కష్టపడి అన్ని [illegible]లు చక్కదిద్దేవాడు. కాస్త తింటే మాత్రం తప్పేమిటి? [illegible] కాలంలో ప్రయోజనం లేకుండా పనులెవరు [illegible]?'

"[illegible]పునా! నువ్వెట్ల చెబితే అట్లా చేస్తా!" మనసూర్తి[illegible] చెప్పింది ఫాతీమా.

"[illegible] లేదుమా! పెళ్ళికొడుకు మన దేశం కాదు. [illegible]. పేరుకు కాంట్రాక్ట్ పెళ్ళిఐనా మన బేటీ అతను [illegible]నట్లు బుద్ధిగా నడుచుకొంటే వాళ్ళ దేశం కూడా [illegible]కుపోతాడు. అక్కడ మిగతా భార్యలతోబాటు సమా[illegible] చూసుకొంటాడు. లేకపోతే..."

నజీర్ ఆగాడు.

"[illegible]కపోతే... అతనిచ్చిన డబ్బు దస్కం తిరిగి ఊడలా[illegible] తమ బిడ్డను ఇక్కడే వదిలేసి పోతాడా?' భయంగా [illegible]సింది ఫాతీమా. ఆమె భయాన్ని గ్రహించినట్లే [illegible]డు నజీర్.

"భయపడాల్సింది, బాధపడాల్సింది ఏమీలేదు. మన [illegible] మనలోనే ఉంటుంది. కట్నాలకోసం ఎంతమంది [illegible]కూతుళ్ళు అత్తగారింట్లల్లో హత్యో, ఆత్మహత్యో... [illegible]టం లేదు? అట్లా మన బిడ్డనతడేం చెయ్యడుకదా! [illegible]గా అతడిచ్చే డబ్బు, బంగారం ఏదీ... తిరిగిచ్చే ప్రసక్తే [illegible]దు. మీరు నాకు దగ్గర బంధువులు గనుక ఇవన్నీ మీకు ముందుగానే చెబుతున్నానుగానీ... అందరికీ చెప్పనుకదా!" నజీర్ కుండబద్దలుకొట్టాడు. "అయినా... నాకు నమ్మకమే! మన బేటీ అతన్తో జీవితాంతమూ కలిసి ఉంటుంది. సుఖ పడ్తుందనీ!"

మనిషి బలహీనతకు ఆశల రంగులద్దితే... భవిత బంగారు కలగా మురిపించడంలో వింత ఏముంది? కలల్లో ఊరేగే మనిషికి నేలమీద రాళ్ళు, ముళ్ళు కంటికి ఆనక పోవడంతో విడ్డూరమూ లేదు.

"నిజమే అనుకొన్నా! కానీ... మిగతా భార్యలు... చిన్న బిడ్డ... సవతుల పోరు..." ఫాతీమా రవంత విచారంతో నసిగింది.

"అవ్వా, బువ్వా రెండూ కోరుకునే పరిస్థితి కాదు కదమ్మా మనది! ఐనా... కోటీశ్వరులు ... జనానా అందర్నీ ఒకే ఇంట్లో పెడ్తారా? ఒక్కొక్కరికి ఒక్కో బంగళా ఉండదూ?" డెబ్బయి ఏండ్ల ముసలాడికి పెళ్ళాల మోజు ఉంటుంది గానీ... వాళ్ళ పోరు కోరుకుంటాడా?"

ఎప్పుడూ గలగలా మాట్లాడ్తూ నవ్వుతూండే అమీనా... తన పెళ్ళి ప్రసక్తి రాగానే మూగబోయినట్లు పొయ్యి ముందు కూర్చుని వంట ప్రయత్నంలో పడింది. ఐతే తల్లి నజీర్ మాట్లాడుకొనే మాటల్ని శ్రద్ధగా వింటూనే ఉంది. పెళ్ళికొడుక్కు ఇంకా భార్య... కాదు భార్యలు ఉన్నారని... అతనికి డెబ్బయి ఏండ్లన్న మాట వినంగానే ఉలిక్కిపడింది. వెంటనే ఆమెకు రాత్రి బడిలో నిన్న రాత్రే సారు చెప్పిన పూర్ణమ్మ కథ గుర్తుకు వచ్చింది. అందరూ గేలి చేస్తుంటే భరించలేక కోనేట్లో పడి చచ్చిపోయిన పూర్ణమ్మలా తనూ చచ్చిపోతుందా? ఎన్నేండ్లు గడిచినా... పూర్ణమ్మలు... అమీనాలు చచ్చిపోవల్సిందేనా? కథలో మార్పు ఉండదా? ఉండకూడదా? ఉండనివ్వరా? పరిసరాలు, పరిస్థితులు మారినా ఆడదాని స్థితిలో మాత్రం మార్పురాదా? ఆలోచనలోపడ్డ అమీనా... నజీర్ ఎప్పుడు వెళ్ళిపోయాడో కూడా గమనించలేదు. అప్రయత్నంగా కండ్లల్లోనుండి కారుతున్న కన్నీళ్ళు పెదవుల మధ్య చొరబడి ఉప్ప ఉప్పగా...! యుగాల నుండి స్త్రీలు కారుస్తున్న కన్నీళ్ళనంతా పోగేస్తే... సప్తసముద్రాలయ్యాయా? అందుకేనా సముద్రపు నీళ్ళంత ఉప్పగా ఉంటాయి. నిస్సహాయతే నిరంతర ఘోషగా... చెలియలికట్టను ఢీకొంటూ... ఢీకొంటూ... అమీనా గభాల్ని లేచి జరీనా ఇంటివేపు నడిచింది వడివడిగా!

"అమ్మా! మీరు చెయ్యగల్గితే గంతకుతగ్గ బొంతతో పెళ్ళి చేయండి. మీవల్ల కాదనుకొంటే... పోనీ! పెళ్ళి జీవితం కాదు. నేనిలాగే పగలు ప్లాస్టిక్ ఫ్యాక్టరీ పనికి పోతాను. రాత్రి బడిలో బాగా చదువు నేర్చుకొని ప్రైవేటుగా చదివి ఉద్యోగం కూడా చేస్తాను.

★ ★ ★

"జీవితమే ఒక యుద్ధమైనపుడు ఎదురు నిలిచి పోరాడకుండా "చావు"అనే మార్గంలో పారిపోవాలనుకోవడం పిరికితనం. ఎక్కడ పోగొట్టుకొంటామో అక్కడే వెతుక్కోవాలి. సమస్య పుట్టినచోటే పరిష్కారమూ వుంటుంది గానీ ప్రతి సమస్యకూ చావే పరిష్కారమనుకోవడం మూర్ఖత్వం కూడా!" జరీనా మాటలు మననం చేసుకొంటుంటే ఎక్కడ లేని ధైర్యం వస్తోంది అమీనాకు. ఆ ధైర్యమే తల్లితో వాగ్యుద్ధమూ చేయిస్తోంది. ఇష్టంలేని పెళ్ళి చేసుకోనని ఖచ్చితంగా చెప్పిస్తోంది.

"నేను, మీ అబ్బాజాన్, తమ్ముళ్ళు, చెల్లెళ్ళు అందరూ కట్టగట్టుకొని చస్తామన్నా కూడా కనికరం లేదేమే నీకు? ఎంత కఠినాత్ముర్రాలవే!" తాను ప్రయోగించిన సామదాన బేద దండోపాయాలేవీ అమీనా స్థిర నిర్ణయాన్ని మార్చలేదంటే ఆశ్చర్యంగా ఉంది ఫాతీమాకు.

"చంపే అధికారం, చచ్చే హక్కు కూడా ఏ మనిషికీ లేవని నీకు తెలీదమ్మా!" ఆరిందాలా ఉన్న అమీనా మాటలకు విస్మయపడ్తోంది ఫాతీమా.

"రాత్రి బడికెళ్ళి తెలివిమీరి పోయింది భినాలీ!" గట్టిగా అంటే ఏమంటుందోనన్న భయంతో గొణిగినా అమీనాకు విన్పించి సన్నగా నవ్వింది.

"అవును మా! రాత్రి బడికే గనుక, పోకపోయుంటే... జీవితమంటే ఏమిటో నాకు తెలిసేదే కాదు. చాలామంది అమ్మాయిల బతుకుల్లా నా బతుకూ తెల్లారిపోయేది."

"ఇప్పుడీ పెళ్ళి వద్దంటే ఈ చీకటి కొట్లో మగ్గటమేకదా! మీ అబ్బ నీకో రాజకుమారుడ్ని తెస్తాడని కలలు కంటున్నావా?" కసిగా అడిగింది ఫాతీమా.

"పెళ్ళి కాకముందు నువ్వూ ఆడపిల్లవే కదా మా! సగటు ఆడపిల్ల కలేమిటో నీకు తెలీదా?" సూటిగా ప్రశ్నిస్తున్న కూతుర్ని నివ్వెరపాటుతో చూసింది ఫాతీమా.

"రాజ భోగాల్లేకపోయినా తిండి, బట్టకు వెతుక్కొనే పరిస్థితుండకూడదని ఆడపిల్లగా కోరుకొన్నాను. అమ్మగా కోరుకొంటున్నాను."

"నా ఆశ, నా కల కూడా అదేనమ్మా! రాజ భవనంలో దాసీగా అష్టకష్టాలు పడేబదులు... ఏ పూరి గుడిసెలోనో... కనీసం చెట్టు కింద బతికినా... మనిషిగా... ఒక మంచి మనిషి భార్యగా గౌరవంగా, ప్రశాంతంగా బతికితే చాలు కదమ్మా!"

"కానీ... అరబ్బుగారు... నిన్ను భార్యగా తీసుకెళ్తారు. దాసీగా కాదు కదా!"

"ఇక్కడ పేరేదైనా... అక్కడికెళ్ళాక పరిస్థితి అంతేనని మనకు తెలీదుకదా!"

"తెలీని వాటిని తెల్సినట్లు ఊహించుకొని తలుపు తడ్తున్న అదృష్టాన్ని చేజేతులా కాలదన్నుకోవడం బుద్ధిలేని పనే కాదా?"

"ఇవి ఊహలు కాదమ్మా! పచ్చి నిజాలు. పగలంతా సవతుల పెత్తనంలో ఇంటెడు చాకిరీ, చిత్రహింసలు, రాత్రంతా ముసలి మొగుడి చేత వికృతమైన లైంగిక నరక యాతన! ఇలాగే పెళ్ళి చేసుకొని వెళ్ళి అతి కష్టంతో పారిపోయి వచ్చిన జరీనా నా కంతా వివరంగా చెప్పింది."

"ఓహో! ఆ భినాలీ నేర్పుళ్ళు... నీ మాటలంతా? అది ఒళ్ళు కొవ్వెక్కి వచ్చేసింది చాలక నిన్నూ చెడగొడుతోందా? ఉండు. దాని పని చెప్తా. "విసురుగా కోపంగా లేస్తున్న తల్లిని గట్టిగా పట్టుకుని ఆపింది అమీనా.

"సర్వ నాశనమవబోతున్న నా జీవితాన్ని కాపాడిన దేవతమ్మా జరీనా. తననొక్క మాటన్నా వూర్కోను" తీవ్రంగా చెప్పింది. "అమ్మా! ఒక్కసారి ఆలోచించు. ప్రశాంతంగా ఆలోచించు. నువ్వు నిజంగా నీ కూతురి సుఖ సంతోషాలు కోరుకొంటున్నావా? అతనిచ్చే డబ్బు, బంగారానికి ఆశపడి కూతుర్ని అమ్మేయాలనుకొంటున్నావా?"

"అమీనా!" కూతురి ప్రశ్న బాణంలా తగిలి ఆ తల్లి గుండెను గుబ గుబలాడించింది. డబ్బు ముందు తల్లి ప్రేమ కూడా స్వార్థమైపోతుందా!

"అమ్మా! మీరు చెయ్యగల్గితే గంతకుతగ్గ బొంతతో పెళ్ళి చేయండి. మీవల్ల కాదనుకొంటే... పోనీ! పెళ్ళి జీవితం కాదు. నేనిలాగే పగలు ప్లాస్టిక్ ఫ్యాక్టరీ పనికి పోతాను. రాత్రి బడిలో బాగా చదువు నేర్చుకొని ప్రైవేటుగా చదివి ఉద్యోగం కూడా చేస్తాను. మిమ్మల్నంతా సాకుతాను. అత్యాసలకుపోయి[illegible] నాశనం చెయ్యాలనుకోవద్దు. అసలీ తప్పంతా [illegible] ఆడపిల్లల తల్లులదీ కాదు. మన [illegible] చేసుకొని... కమీషన్లకు ఆశపడి ఆడ పిల్లల [illegible]తో ఆడుకొంటున్న నజీర్ లాంటి నక్కముండాకొడుకులది. జరీనాతో కలిసి మన గల్లీలోని ఆడ పిల్లలమంతా కలసి ఒక ఉద్యమం చెయ్యబోతున్నాం. నజీర్ లాంటి వాళ్ళ పని పట్టబోతున్నాం."

స్థిర నిశ్చయం, ఆత్మవిశ్వాసం నిండిన అమీనా మాటలకు మొదట నిర్ఘాంతపోయినా... నెమ్మది నెమ్మదిగా ఆలోచనలో పడింది ఫాతీమా!

★